సమర్థవంతమైన గణిత బోధనకు ప్రణాళిక

1. వార్షిక పథకం తయారు చేయడంలో ప్రధాన సోపానాలు?

జ. 1) యూనిట్లు బోధించడానికి పట్టే కాలాన్ని నిర్ణయించడం

2) తరగతికి సంబంధించిన విషయాన్ని విశ్లేషణ చేసి కొన్ని యూనిట్లుగా విభజించడం

3) ఓ టర్మ్‌లో ఎంత విషయం పూర్తి చేయగలమో నిర్ణయించడం

2. గణిత పాఠ్య పథకంలోని అంశాలు?

జ. 1) ఉపాధ్యాయుడు చేయాల్సిన వ్యాసక్తులు బోధన విషయాలు

2) బోధన విషయాలు

3) విద్యార్థి చేయాల్సిన వ్యాసక్తులు

3. పాఠ్య ప్రణాళిక పునర్విమర్శ అనుసోపానం ఏ కృత్యాలను చేరుతుంది?

జ. అభివృద్ధి కృత్యాలు

4. సాధారణంగా ఉపాధ్యాయుడు తరగతి గదిలో అవలంబించాల్సిన విధానం?

జ. టీచింగ్ నోట్స్

5. దీర్ఘకాలిక ప్రణాళిక?

జ. వార్షిక పథకం

6. వార్షిక పథకం వల్ల ఉపాధ్యాయుడు?

జ. 1) ఏ యూనిట్‌ను ఏ నెలలో ఎంత మేరకు బోధించాలో తెలుసుకుంటాడు

2) ఆ యూనిట్ ద్వారా తాను సాధించాల్సిన లక్ష్యాలను తెలుసుకుంటాడు

3) ప్రణాళిక బద్ధంగా బోధించడం అలవాటు చేసుకుంటాడు

7. వార్షిక పథకం లేని అంశం?

జ. యూనిట్

8. వార్షిక పథకం తయారు చేసేటపుడు ఉపాధ్యాయుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం?

జ. 1) ఒక్కో యూనిట్‌ను బోధించడానికి పట్టే పీరియడ్ల సంఖ్య

2) ఒక్కో నెలలో లభ్యమయ్యే పీరియడ్ల సంఖ్య

3) ఉపాధ్యాయుని సెలవులు

9. వార్షిక పథకంలోని అంశాలు?

జ. 1) యూనిట్లు 2)ఏ నెలలో ఏం పూర్తి చేయాలి 3) కేటాయించిన పీరియడ్ల సంఖ్య

10. 'ఓ సమగ్ర సంబంధిత అర్థవంతమైన వ్యాసక్తుల పరంపరనే యూనిట్' అన్నది?

జ. హెర్బార్ట్

11. ప్రెస్టన్ ప్రకారం యూనిట్ అంటే?

జ. అభ్యసకుడు విహంగ వీక్షణం చేసే సంబంధిత పెద్ద విషయ భాగం

12. 'విద్యార్థుల అవసరాలకు, అభిరుచులకు విడదీసిన శ్రద్ధతో ఎన్నుకొన్న విషయ బాహ్య రూపమే యూనిట్' అన్నది?

జ. సాంపోర్టు

13. యూనిట్‌లోని అంగాలు?

జ. 1) ప్రేరణ 2) సంకీర్ణ దృష్టి 3) నేపథ్యం కనుక్కోవడం

14. మంచి యూనిట్‌కు ఉండే లక్షణాలు?

జ. 1) ప్రత్యక్షమైన, వ్యక్తి పరమైన అనుభవాల కృత్యాల ప్రాతిపదిక ఉంటుంది
2) యూనిట్‌లో జీవన సంబంధ అన్వయం ఉండాలి
3) అధిక సామర్థ్యం కలిగిన విద్యార్థులు యూనిట్ పరిధి దాటి వెళ్లేట్లుగా ఉంటుంది.

15. ప్రతి యూనిట్‌ను అర్థవంతమైన ఉప యూనిట్లుగా విడగొట్టుకున్నాక ఒక్కొక్క ఉప యూనిట్‌ను పూర్తి చేయడానికి పట్టే పీరియడ్ల సంఖ్య చార్టు?

జ. టైమ్ షెడ్యూల్ చార్ట్

16. టైమ్ షెడ్యూల్ చార్ట్‌లో పేర్కొన్న అంశాలు?

జ. 1) సబ్‌యూనిట్ 2) సబ్‌యూనిట్‌కు కేటాయించిన పీరియడ్ల సంఖ్య?

17. యూనిట్ పథకం తయారు చేసేటపుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు?

జ. 1) విద్యార్థుల పూర్వజ్ఞానం 2) సబ్‌యూనిట్లు 3) బోధన అభ్యసన కృత్యాలు

18. యూనిట్ పథకంలోని అంశాలు?

జ. 1) ప్రతి సబ్‌యూనిట్ విషయం ద్వారా సాధించాల్సిన లక్ష్యాలు, స్పష్టీకరణ
2) బోధన అభ్యసన సామగ్రి 3) మూల్యాంకన విధానాలు

19. సబ్‌యూనిట్‌ల్లో ఓ పీరియడ్ వ్యవధిలో బోధించే విషయంపై వివరంగా తయారు చేసే పథకం?

జ. పాఠ్య పథకం

20. సమీప భవిష్యత్తులో చేసే చర్య కోసం రూపొందించిన పథకం లేదా మార్గదర్శి?

జ. పాఠ్య పథకం

21. పాఠ్య పథకంలోని సోపానాలు?

జ. 1) విషయ విశ్లేషణ 2) లక్ష్యాలు–స్పష్టీకరణలు 3) ఉపాధ్యాయ కృత్యము–విద్యార్థి కృత్యం

22. పాఠ్య పథకంలోని సోపానాలు?

జ. 1) బోధన అభ్యసన సామగ్రి 2) నల్లబల్ల పని 3) మూల్యాంకనం

24. పాఠ్య పథకం వల్ల ప్రయోజనం?

జ. 1) నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవచ్చు 2) పాఠ్య బోధన ఆసక్తికరంగా ఉంటుంది
3) కాలం ఆదా అవుతుంది

25. ఎవరి సూచనల వల్ల పాఠ్య పథక రచనకు గుర్తింపు వచ్చింది?

జ. జె.ఎఫ్. హెర్బార్ట్

26. జె.ఎఫ్. హెర్బార్ట్ పాఠ్య పథక రచనలో సూచించిన సోపానాల సంఖ్య?

జ. 6

27. జె.ఎఫ్. హెర్బార్ట్ ప్రకారం పాఠ్యపథక రచనలో మొదటి సోపానం?

జ. సన్నాహం

28. సన్నాహ దశను సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపాధ్యాయుడు అవలంబించాల్సిన విధానాలు?

జ. 1) ప్రశ్నించడం 2) విద్యార్థుల్లో ఆసక్తిని మేల్కొల్పడం 3) కథలు చెప్పడం

29. విద్యార్థుల్లో నూతన విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంపొందించడం ఏ దశ ఉద్దేశం?

జ. సన్నాహం

30. ఏ దశలో ఉపాధ్యాయుడు పాఠ్యాంశంలోని భావాలను ఓ తార్కిక క్రమంలో అమర్చుకొని విద్యార్థులకు అందించడానికి ప్రయత్నిస్తాడు?

జ. సమర్పణ

31. పాఠ్య పథకం దశలో చివరి సోపానం?

జ. పునర్విమర్శ

32. హెర్బార్ట్ పాఠ్యపథకం దశల వరుస క్రమం ?

జ. సన్నాహం, సమర్పణ, సంసర్గం, సాధరణీకరణం, అన్వయం, పునర్విమర్శ

33. ఓ సూత్రం, విషయంపై అలవాటు కోసం కొన్ని లెక్కలను, సమస్యలను సేకరించి ఓ చోట కూర్చినట్లయితే ఆ కూర్పునేమంటారు?

జ. అభ్యాసం

34. ఓ దేశ పాఠశాల విద్యా ప్రణాళిక, ఆ దేశ రాజ్యాంగ చట్టంలాగానే దాని ప్రధాన సమస్యలను, ఆలోచనలను ప్రతిబింబింపచేస్తుంది. విద్యార్థులకందించే విద్యానుభవాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?

జ. 10 సం. పాఠశాల విద్యా ప్రణాళిక నిర్దేశాకృతి

35. 'పాఠ్య పుస్తకం అనేది ఆ సబ్జెక్టుల్లోని ప్రధాన మార్గదర్శక సూత్రాలన్నీ ఉన్న పుస్తకమే' అన్నది?

జ. Chamber's English Dictionary

36. ఏకాగ్రత, ఆలోచన, విశ్లేషణాలను అలవాటు చేసి రూపొందించే అభ్యాసాలు?

జ. మానసిక అభ్యాసాలు

37. మంచి అభ్యాసం లక్షణాలు?

జ. 1) తేలిక నుంచి కఠినంవైపునకు వెళ్లే విధంగా సమస్యలుండాలి

2)ఓ అంశానికి సంబంధించిన అన్ని అంశాలు, మూల సూత్రాలను ఉపయోగించేలా 'కలగూరగంప' పద్ధతి కలవిగా ఉండాలి

3) మూల్యాంకన పద్ధతులకనుగుణంగా ఉండాలి

38. 'కరికులం కళాకారుని(ఉపాధ్యాయుని) చేతిలో, తన ఆశయాలకు(లక్ష్యాలకు)అనుగుణంగా తన కళాక్షేత్రం(పాఠశాల)లో తన సామగ్రి(విద్యార్థి)ని తీర్చిదిద్దడానికి ఉపయోగించే ఓ సాధనయే విద్యా ప్రణాళిక' అన్నది ?

జ. కన్నింగ్‌హోమ్

39. 'తరగతి గది ఉపయోగానికి జాగ్రత్తగా బోధన సామగ్రితో ఆ రంగంలో నిపుణుడు తయారుచేసిన పుస్తకమే పాఠ్యపుస్తకం' అన్నది?

జ. బేకెన్ పాసిల్

40. కొత్త విషయాన్ని పరిచయం చేసేప్పుడు, రాత పూర్వక అంశాలు ప్రారంభించే ముందు క్రింది తరగతిలో నేర్చుకున్న అంశాలను పునర్విమర్శ చేసి తర్వాత అంశాలను సరిచేసే ముందు ఉపయోగించే అభ్యసాలు?

జ. మౌఖిక అభ్యాసాలు